క్లుప్తంగా

మెరుగైన వైద్య సేవలు



శిశువును పరిశీలిస్తున్న డాక్టర్ లక్ష్మీ

రంపచోడవరం: స్థానిక ఏరియా ఆస్పత్రిలోని పిల్లల వార్డులో సోమవారం ఓటో ఏకోస్టిక్ మిషన్‌ను ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.లక్ష్మి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ నవజాతశిశువుల్లో వినికిడి శక్తి లోపాలను తెలుసుకునేందుకు ఓటో ఏకోస్టిక్ మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలందిస్తున్నట్టు చెప్పారు. డాక్టర్లు క్రాంతికిరణ్, ఆదిలక్ష్మి, కౌన్సిలర్ వాసు , సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ వీర్రాజు తదితరులు

అడ్డతీగల: గొంటువానిపాలెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 24 మంది విద్యార్థులకు ప్రభుత్వం కేటాయించిన ట్యాబ్‌లను జెడ్పీటీసీ సభ్యుడు మద్దాల వీర్రాజు సోమవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆధునిక విజ్ఞానాన్ని ఇనుమడింపజేసేందుకు ట్యాబ్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైస్ ఎంపీపీ బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఫుడ్ కమిటీని నియమించాలని వినతి



సబ్‌కలెక్టర్ శుభం బన్సల్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంగీత తదితరులు

రంపచోడవరం: ఏజెన్సీ 11 మండలాల్లో ఫుడ్ విజిలెన్స్ కమిటీ సభ్యులను నియమించాలని ఫెడరేషన్ ఆఫ్ డిస్ట్రిక్ట్ కన్జ్యూమర్ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ డొక్కులూరి సంగీత కోరారు. ఈ మేరకు బుధవారం రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. పాపారత్నం, నాగమణి, నాగేశ్వరరావు, విజయ భాస్కర్‌రెడ్డి, అనురాధ పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల పంపిణీ



ఊరేగింపులో భక్తులు

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని సోమవారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అయోధ్య రాముని అక్షింతలను ఊరేగింపు నిర్వహించారు. వెంకటేశ్వర ఆలయంలో పూజలు చేశారు. ఇంటింటికీ అక్షింతలను అందజేశారు. ధర్మ పరిరక్షణకు అందరూ పాటుపడాలని కోరారు.

నేడు వైద్య శిబిరం

అడ్డతీగల: స్థానిక సచివాలయం-1లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో కె.బాపన్నదొర తెలిపారు.వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు పింఛన్ల అందజేత

కూనవరం: స్థానిక పోలీస్ స్టేషన్ మైదానంలో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబుల ఆధ్వర్యంలో పింఛన్లను పంపిణీ చేయనున్నట్టు అడ్డతీగల పీఏసీఎస్ అధ్యక్షుడు తోట రాజేశ్వరరావు తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొవాలని కోరారు.

'వై ఏపీ నీడ్స్ జగన్' నేడు

మారేడుమిల్లి: స్థానిక సచివాలయంలో ఉదయం 10గంటలకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బాబీ తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, వాలంటీర్లు తప్పగా హాజరుకావలని కోరారు.

పింఛన్ల పెంపు చరిత్రాత్మకం



సాగర గ్రామంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సోమేశ్వరి



లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, నేతలు



చింతూరులో పింఛన్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

- వాడవాడలా పింఛన్ల పంపిణీ
- సొమ్ము పెంపుతో లబ్ధిదారుల్లో వెల్లివిరిసిన ఆనందం

అరకులోయ రూరల్: అర్హులందరికీ పింఛన్ సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేసిందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గుణ మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేని విధంగా పింఛన్లను పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు.మండలంలోని 14 పంచాయతీల పరిధిలో ప్రభుత్వం 70 మందికి కొత్త పింఛన్లు మంజూరు చేసిందన్నారు. ఆయా లబ్ధిదారులకు పింఛన్‌ను పంపిణీ చేశారు. పింఛన్ లబ్ధిదారులు సీఎం జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ ఉషారాణి, ఎంపీటీసీ సభ్యులు శత్రుగున్, రాంచందర్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, యువజన విభాగ ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్, జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, సంస్కృతి విభాగం జిల్లా అధ్యక్షుడు దిలీప్ కుమార్, సర్పంచ్‌లు బొజ్జ, బుటికి, నాయకులు తదితరులు పాల్గొన్నారు,

పింఛన్ల పెంపు సువర్ణాధ్యాయం: ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

చింతూరు: రాష్ట్రంలో పింఛన్ల పెంపు సువర్ణాధ్యాయం లాంటిదని, తమ ప్రభుత్వం పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు వారు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం జగనన్న పింఛన్ సొమ్మును పెంచారన్నారు. గత టీడీపీ హయాంలో పథకాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన పరిస్థితులు ఉండేవని, నేడు వైఎస్సార్‌సీపీ హయాంలో గ్రామ సచివాలయాలు, వార్డు వలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా పేదల ఇళ్లకే పథకాలు చేరుతున్నాయన్నారు. చింతూరు మండలంలో 5,209 మందికి పింఛన్లు అందుతున్నాయని, గత నాలుగున్నరేళ్లలో మండలంలో రూ.170 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ మేడేపల్లి సుధాకర్, కో–ఆప్షన్ సభ్యుడు అక్బర్ అలీ, మండల కన్వీనర్ రామలింగారెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: మండల కేంద్రంలోని కె.వి.ఆర్.ప్రైవేట్ కాలేజ్ మైదానంలో సోమవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెంచిన పింఛన్‌తో ప్రతీ పేదవాడి మోములో చిరునవ్వులు వర్షిస్తున్నాయన్నారు. మండలంలో వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు రూ.130 కోట్ల మేరకు పైగా నగదును ప్రభుత్వం జమ చేసిందన్నారు. మండల వ్యాప్తంగా 3,695 మందికి పింఛన్లు అందుతున్నాయన్నారు. అలాగే 504 మంది గిరిజన రైతులకు 1350 ఎకరాల కొండపోడు భూములకు పట్టాలు అందించినట్టు చెప్పారు.అనంతరం వీఆర్‌పురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే ధనలక్ష్మి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి, తహసీల్దార్ ఎన్.శ్రీధర్,ఏఒ రత్నకుమారి,ఈఓపీఆర్‌డీ పి.వెంకటేశ్వర్లు ,మండల కన్వీనర్ సత్తిబాబు, వైస్ ఎంపీపీ భవానీ, ఎంపీటీసీ విజయలక్ష్మీ, సర్పంచులు రామారావు , శారద, నరసమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగులు ,మాజీ కన్వీనర్ గోపాల్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సత్యనారాయణ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బాలు, నాయకులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: సొవ్వ పంచాయతీలో సోమవారం జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు స్వచ్ఛాంధ్రా కార్పొరేషన్ డైరెక్టర్ శోభ సోమేశ్వరి పింఛన్ల అందజేశారు.

రాజవొమ్మంగి: దూసరపాము, రాజవొమ్మంగి తదితర గ్రామాల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ శివ, ఉప సర్పంచ్‌లు సత్యనారాయణ, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



చింతూరులో పింఛన్ల పంపిణీకి కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులు



దూసరపాము గ్రామంలో పింఛన్లను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు



సొవ్వలో పింఛన్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పార్టీ గెలుపునకు సమష్టిగా పనిచేయాలి



జీకే వీధిలో మాట్లాడుతున్న మత్స్యరాస విశ్వేశ్వరరాజు



రంపచోడవరంలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ కుమారి

గూడెంకొత్తవీధి: ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రానున్నది మన జగనన్న ప్రభుత్వమేనని, వైఎస్సార్‌సీపీ విజయకేతనం ఎగురవేయడం ఖాయమని పార్టీ పాడేరు సమన్వయకర్త మత్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. మండల కేంద్రంలో ఆయన సోమవారం పర్యటించారు. ఆయనకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తూ రాష్ట్రాన్ని సుస్థిరంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికు దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీ విజయానికి అంతా సమన్వయంగా పనిచేయాలన్నారు. జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ, అరకు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజుబాలయ్య, మాజీ జెడ్పీటీసీ మత్యరాజు, మాజీ ఎంపీపీ బాబూరావు, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేముడు, సర్పంచ్‌లు సుభద్ర, ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే ఉజ్వల భవిష్యతు

రంపచోడవరం: మండలంలోని పోక్సుపేట పంచాయతీ దేవరాతిగూడెంలో సర్పంచ్ పండా లక్ష్మీ ఆధ్వర్యంలో పార్టీ నాయకుల సమావేశం బుధవారం జరిగింది. సర్పంచ్ లక్ష్మీ, వైస్ ఎంపీపీ కుమారి, మండల ఎస్టీ సెల్ కన్వీనర్ నాగన్నదొర మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎసోస్‌ర్‌సీపీ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలన్నారు. జగనన్నతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమవుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను గెలిపించి మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు బుజ్జిదొర, సచివాలయం కన్వీనర్ తమన్నదొర, సర్వేశ్వరరావు సత్యనారాయణ దొర , నరసమ్మ, కృష్ణవేణి, రాజన్నదొర తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

గంగవరం: మూగజీవాలకు సకాలంలో టీకాలు వేయించాలని నెల్లిపూడి సర్పంచ్ పాతర రమణమ్మ అన్నారు.నెల్లిపూడిలో సోమవారం పశుసంవర్ధకశాఖ నిర్వహించిన గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెల్లిపూడి పశువైద్యశాల పశువైద్యాధికారి పి.అప్పన్నబాబు గాలికుంటు వ్యాధి లక్షణాలను వివరించి వ్యాధి వల్ల కలిగే నష్టాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో 565 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశామని పశువైద్యాధికారి అప్పన్న బాబు తెలిపారు.మొల్లేరు,గంగవరం లైవ్‌స్టాక్ అసిస్టెంట్‌లు అనంతలక్ష్మి,రాజు,పశుసంవర్ధక సహాయకులు చిన్నబాబు,క్రాంతి,తరుణ్,నవ్య,బషీర్‌బీ, నాగేశ్వర్రావు,కీర్తన,గౌతమ్,వెంకటేష్ పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత



బీమా చెక్కును అందజేస్తున్న బీఎం నాగరాజు

వె.రామవరం: మండలంలోని చవిటిదిబ్బలు గ్రామానికి చెందిన కుడుముల దివ్య అనే లబ్ధిదారునికి సోమవారం స్థానిక ఎస్‌బీఐ బ్రాంచి మేనేజరు యు.నాగరాజు రూ.2లక్షల బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మేనేజరు మాట్లాడుతు లబ్ధిదారు భర్త కుడుముల సాగర్ బాబుకు ఎస్‌బీఐ ద్వారా ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం చేయించామన్నారు. ఇటీవల బీమాదారుడు సాగర్‌బాబు మృతి చెందగా నామినీ అయిన అతని భార్య దివ్యకు రూ.2 లక్షలు బీమా మంజూరు కాగా, చెక్కు అందజేశామన్నారు. బ్రాంచ్‌లోని ఖాతాదారులకు ఈ పథకంలో బీమా చేయిస్తున్నామన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 16 మందికి బీమా చెక్కులు అందజేసినట్టు చెప్పారు. ఈ పథకంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం

- పార్టీ జిల్లా అధ్యక్షుడు, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయటౌన్: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, అల్లూరి జిల్లా పార్టీ అధ్యక్షుడు, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పిలుపునిచ్చారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద అరకు, డుంబ్రిగుడ, హుకుంపేట, పెదబయలు నాయకులు, కార్యకర్తలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అల్లూరి జిల్లా నుంచి వైఎస్సార్‌సీపీకి చెందిన మూడు ఎమ్మెల్యే స్థానాలు, ఒక ఎంపీ స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి, మళ్లీ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలన్నారు. ఏజెన్సీలోని అరకులోయ పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలు పార్టీకి కంచుకోట అని, మూడోసారి గెలిపించి, హ్యాట్రిక్ సాధించాలన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు అరకు నియోజకవర్గంలోని గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా సాగించామన్నారు. అలాగే నియోజకవర్గ సమస్యలపై తమ దృష్టికి తిసుకువస్తే పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. అరకులోయ, డుంబ్రిగుడ ఎంపీపీలు ఆర్.ఉషారాణి, బాకా ఈశ్వరి, డుంబ్రిగుడ జెడ్పీటీసీ జానకమ్మ, వైస్ ఎంపీపీ రామన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యానారయణ, యువజన విభాగ సంయుక్త కార్యదర్శి చెట్టి వినయ్, యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు కిరణ్, నాయకులు సంపత్‌కుమార్, సాంబయ్య, సూర్రయ్య, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మునగపాక : గ్రామాల్లో మేలుకొలుపులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మండలంలోని చూచుకొండలో మేలుకొలుపుల కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ధనుర్మాసంలో భాగంగా గత నెల 16న ప్రారంభమైన మేలుకొలుపులు భోగిపండగ వరకు నిర్వహించనున్నారు. పురుషులు, మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి మేలుకొలుపులను చేపట్టారు. ఉదయం నుంచి భక్తులు మేలు కొలుపుల కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

భక్తి శ్రద్ధలతో మేలుకొలుపులు

ఎమ్మెల్యే పాల్గుణకు సన్మానం



అరకు ఎమ్మెల్యేను సత్కరిస్తున్న నాయకులు, గ్రామస్తులు

డుంబ్రిగుడ: వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడిగా నియామకమైన అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణను స్థానిక నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే పాల్గుణకు పదవి రావడంపై నాయకులందరూ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, సర్పంచ్‌లు వెంకటరావు, సురేష్, శారద, ఎంపీటీసీలు విజయ, రామరావు,పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మెద్దు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షుడు జగ్గనాయుడు, మాజీ ఎంపీపీ జమున, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిబి సొర్రు, నాయకులు శ్రీరాములు, మహాదేవ్, శెట్టి గోపాల్, సింహాచలం ,కృష్టారావు, లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యాలయాల్లో సంక్రాంతి సంబరాలు

చింతపల్లిరూరల్: జిల్లా వ్యాప్తంగా విద్యాలయాల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ముందుగా కనువిందు చేశాయి. ఇందులో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సోమవారం సందడి చేశారు. విద్యార్థినులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలైన మెదటి బహుమతిగా రూ.200, రెండవ బహుమతిగా రూ.100 బహుకరించినట్టు హెచ్ఎం సీహెచ్.గోపినాథ్ తెలిపారు. ఉపాధ్యాయులు చిట్టినాయుడు, భద్రం, రమణమూర్తి, వరలక్ష్మి పాల్గొన్నారు.

చింతూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణను రంగవల్లులతో అలంకరించి విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ రత్నమాణిక్యం, అధ్యాపకులు వెంకటరావు, నాగేశ్వరరావు, పద్మ, అప్పనమ్మ, హారతి పాల్గొన్నారు.

వలంటీర్లకు అండగా ప్రభుత్వం



ఆర్థిక సాయమందిస్తున్న దృశ్యం

చింతపల్లిరూరల్: మండలంలో చిన్నగెడ్డలో గ్రామ వలంటీర్ వంతల రామ్మూర్తి భార్య రంభ, కందులాగాది గ్రామంలో పార్టీ కార్యకర్త అర్జున్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ కోరాబు అనూషదేవి, సర్పంచ్ దురియా పుష్పలత ఆయా ప్రాంతాలకు సోమవారం వెళ్లి బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు. తమ సొంత నిధులు రూ.5వేల చొప్పున ఒక్కో కుటుంబానికి అందజేశారు. వారు మాట్లాడుతూ గ్రామ వలంటీర్లుకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు రవి, మండల వలంటీర్ల సంఘం అధ్యక్షుడు పరమేశ్వరరావు తదితరుల పాల్గొన్నారు.

దుస్తులు, రగ్గుల పంపిణీ

అనంతగిరి: మండలంలోని గుమ్మకోట పంచాయతీ గొట్టిపాడు గ్రామంలోని జేసీఐ ఆధ్వర్యంలోని నిరుపేదలకు రగ్గులు, దుస్తులు పంపిణీ చేశారు. సర్పంచ్ అప్పారావు మాట్లాడుతూ గిరిజనులకు సేవలతో ముందుకు సాగుతున్న జేసీఐ సంస్థ అధ్యక్షుడు చైతన్యరాజీవ్‌ను అభినందించారు. పేదలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఎంపీటీసీ తౌటినాయుడు, ప్రాజెక్టు చైర్మన్ విజయ్ కుమార్, శ్రీధర్, గౌతమ్, డైరెక్టర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదవాలి



విద్యార్థికి నగదు బహుమతి ఇస్తున్న హెచ్ఎం బాలాజీ, చిత్రంలో టీచర్లు

హుకుంపేట: మండల కేంద్రంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఉత్తమ విద్యార్థులకు హెచ్ఎం బాలాజీ తన సొంత నిధులతో ప్రోత్సాహ బహుమతులను సోమవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.

సారా బట్టీలపై దాడులు: ఇద్దరి అరెస్టు



దేవీపట్నంలో సారా బట్టీలను ధ్వంసం చేస్తున్న ఎస్ఐ నాగార్జున, సిబ్బంది



హుకుంపేటలో పట్టుబడిన వ్యక్తి, స్వాధీనం చేసుకున్న సారాతో పోలీసులు

హుకుంపేట: సంతారి పంచాయితీ చిన భూరుగుపుట్టు గ్రామంలో సోమవారం ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో సారా బట్టీలపై దాడులు నిర్వహించారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం భూరుగు పుట్టు గ్రామంలో సారా తయారీ, విక్రయాలు చేస్తున్నట్టు అందిన సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించగా 30 లీటర్లు సారా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ మేరకు సారా విక్రయిస్తున్న కోడేలి వెంకటరమణ అనే వ్యక్తిని పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.

దేవీపట్నం: ఇందుకూరుపేట సమీపంలో సోమవారం సారా బట్టీలపై ఎస్ఐ కెవీ నాగార్జున సిబ్బందితో కలిసి దాడి చేశారు. సారా తయారీకి ఉపయోగించే 900 లీటర్ల చెల్లం ఊట ధ్వంసం చేశారు. పది లీటర్ల సారాతో ఒక వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



ప్రమాదంలో దగ్ధమైన ఇల్లు

జి.మాడుగుల: మండలంలో గెమ్మెలి పంచాయతీ పచ్చనాపల్లి గ్రామంలో సోమవారం జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగిన సంఘటనో ఓ ఓ పెంకుటిల్లు దగ్ధమైంది. గ్రామంలోని రామలింగంనకు చెందిన ఇంట్లో మధ్యాహ్నం ఎవరూ లేని సమయంలో జరిగిన షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో ధాన్యం, దుస్తులు, నిత్యావసర సరకులు ఇతరత్రా సామగ్రి సర్వం కాలి బూడిదైందని వాపోయారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.2లక్షలు ఆస్తి నష్టం సంభవించినట్టు బాధితులు చెప్పారు. ఉన్నతాధికారులు స్పందించి ఆదుకోవాలని వారు కోరారు.